

బీమా చెక్కును అందజేస్తున్న మాజీ స్పీకర్ మధుసూదనచారి, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

బీమా చెక్కు అందజేత

అల్లాదుర్గం, జనవరి 30 : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును మాజీ స్పీకర్ మధుసూధనాచారి, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అందజేశారు. గతేడాది ఆగస్టులో బీఆర్ఎస్ కార్యకర్త బేగరి ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పార్టీ బీమా చేయడంతో రూ.2లక్షలను మృతుడి భార్య సుజాతకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబసభ్యుల్లాగా చూస్తుందని, వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని, కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె గడ్డ నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలొదిలారు..

గాంధీ వర్ధంతిలో మెదక్ కలెక్టర్ రాజర్షి షా

గాంధీ వర్ధంతి సందర్భంగా మౌనం పాటిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులయ్యారని, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయడం మన బాధ్యత అని మెదక్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా సమీకృత కార్యాలయ సమావేశం హాల్‌లో జిల్లాస్థాయి అధికారులతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేశ్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మికులకు విముక్తి కల్పించాలి

జిల్లాలో ఇటుక బట్టీలు, రోడ్లపై భిక్షాటన చేసే చిన్నారులు, పిల్లల అక్రమ రవాణాలను గుర్తించి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పునరావాసం కల్పించాలని, వారి సంక్షేమానికి కృషిచేయాలని మెదక్ కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, ఎన్‌జీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు, పిల్లల్లో పోషణ లోపం అంశాలపై నెలకి 20 నుంచి 25 అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్లు, సీడీపీవోలు కచ్చితంగా తనిఖీ చేయాలని, ఆరోగ్య లక్ష్మీకి ఎక్కువ మంది హాజరయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోక్సో కేసుల్లో నష్టపరిహారం త్వరగా అందేటట్లు చూడాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రమేశ్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజి, సీడీపీవోలు, డీడబ్ల్యూవో ఈవో పద్మలత, సూపర్‌వైజర్లు, పోషణ్‌అభియాన్ సిబ్బంది, ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

పెద్దశంకరంపేట, జనవరి 30 : ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షులు దాదిగారి గంగాధర్, కందుకూరి రవీందర్ అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అహింసావాదం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలతో దేశ ప్రజలను చైతన్యవంతం చేసి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేశ్, ఆర్యవైశ్య నాయకులు టీ రవీందర్, మడిపడిగె అనిల్, గంపల కిరణ్, మల్లేశం, సంగమేశ్వర్, ప్రమోద్, అనిల్, తదితరులున్నారు.

జడ్పీచైర్మన్‌పై దాడిని ఖండిస్తున్నాం

మెదక్ జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ చంద్రాగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్

శివ్వంపేట, జనవరి 30 : యాదాద్రి జిల్లాలో జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు. మంగళవారం శివ్వంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నియంతృత్వ పాలనను ప్రజలు గమిస్తున్నారని, ఈ ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు అడిగినందుకు చెప్పుతో కొడతానని దుర్భాషలాడి మంత్రి పదవికి మచ్చతెచ్చారన్నారు. కాంగ్రెస్ నియంతృత్వ, దౌర్జన్యానికి స్వస్తి పలుకకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

రామాయంపేట, జనవరి 30 : రామాయంపేట పట్టణం బస్టాండులో మంగళవారం సైబర్‌నేరాలపై మెదక్ జిల్లాకు చెందిన కళాబృందం ప్రయాణికులకు అవగాహన కల్పించింది. అపరిచిత వ్యక్తులను నమ్మొద్దని, వారికి ఎలాంటి సమాచారం ఇవ్వొద్దన్నారు. బాల్యవివాహాలు, బాలబాలికల అక్రమ రవాణా పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా ఫోన్ నెంబర్లు అడిగితే చెప్పొద్దన్నారు. వరకట్నం వేధింపులు జరిగితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బస్టాండుల్లో దొంగలు ఉంటారని వారి జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో కళాబృం దం సభ్యులు భూషణం, చాయంతి, మురళి, ఓంకార్, విధుమౌళి తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

పెద్దశంకరంపేట, జనవరి 30 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని కామారెడ్డి ఎమ్మెల్యే, జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి బీజేపీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి మహిపాల్ రెడ్డి, ఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంగప్ప, మెదక్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు విఠల్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను మరువొద్దు

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్‌లో గాంధీ, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ఎదుల్లాపూర్ గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, సర్పంచ్ కీర్తనా హనుమంతరావు

శివ్వంపేట, జనవరి 30 : దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి స్వేచ్ఛ కల్పించిన సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏదుల్లాపూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం సర్పంచ్ కల్లూరి కీర్తనా హనుమంతరావు రూ.4 లక్షల సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు తన సొంత ఖర్చులు రూ.4లక్షలతో సీసీ కెమెరాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రూ.25 లక్షలు, రాక్ గార్డెన్ రూ.5 లక్షలు, స్ట్రీట్‌లైట్స్ రూ. 1.8 లక్షలు, హైమాస్ట్ లైట్స్ రూ. 1.50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం గ్రామ పాలకవర్గం అతిథులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం, సీనియర్ నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు లావణ్యా మాధవరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో భారతి, నాయకులు యాదాగౌడ్, చింత స్వామి, ఉప సర్పంచ్ పాండురంగం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోతారు..

బీఆర్ఎస్ హయాంలో సర్పంచ్‌లుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ చరిత్రలో నిలిచిపోతారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ కల్లూరి అధ్యక్ష తన ఏర్పా టు చేసిన ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ హ యాంలో గత ఐదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన పల్లెప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. ప్రతి గ్రామంలో పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, చెత్తసేకరణకు వాహనాలు, క్రీడా ప్రాంగణాలు ఇలా అనేక అభివృద్ధి పనులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చేయడం మరువలేనివన్నారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో సర్పంచ్‌ల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు ఘన సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మన్సూర్, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట రాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో భారతి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షురాలు లావణ్యామాధవరెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

జడ్పీచైర్‌పర్సన్ హేమలతా శేఖర్ గౌడ్

మెదక్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమల తాశేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ కార్యాలయంలో 7వ స్థాయీ సంఘం సమావేశం జడ్పీచైర్‌పర్సన్ అధ్యక్ష తన జరిగింది. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రహదారులు, భవనాలు, మిషన్‌భగీరథ, విద్యుత్‌శక్తి, నీటిపారుదల, పంచాయతీరాజ్, రవాణా శాఖ, ముఖ్యప్రణాళిక, ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులు పూర్తి చేయాలని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నారు. అధికారులతో పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శైలేశ్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా శేఖర్ గౌడ్, పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్

దుండగులపై చర్యలు తీసుకోవాలి

కెనాల్ కాల్వను ధ్వంసం చేయడంతో వృథాగా పోతున్న నీరు

చేగుంట, జనవరి 30 : కెనాల్ కాల్వను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు చేగుంట పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ సమీపంలో కెనాల్ కాల్వను గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి ధ్వంసం చేయడంతో నీరంతా బోనాల్‌లోని బాపని చెరువులోకి చేరుతుంది. కెనాల్ కాల్వను ధ్వంసం చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ పాస్ ద్వారా ఎరువులు విక్రయించాలి

చేగుంట, జనవరి 30 : రైతులకు ఈ పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని నార్సింగి మండల వ్యవసాయాధికారి యా దగిరి పేర్కొన్నారు. నార్సింగి మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఏవో యాదగిరి తనిఖీ చేశా రు. స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు రాయాలని, స్టాకు వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు ఆధార్ కార్డు చూపించి ఎరువులు కొనుగోలు చేయాలని యాదగిరి తెలిపారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి తదితరులున్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న సీఐ రేణుకారెడ్డి

అల్లాదుర్గం, జనవరి 30 : గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి హెచ్చరించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు విక్రయించినా, వినియోగించినా బాధ్యులపై చర్యలుంటాయన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఎవరు భంగం కలిగించినా సహించేది లేదన్నారు. ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి వాహనాలను నడపాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దన్నారు. పెండింగ్ చలాన్‌లు ఉన్నవారు చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చెల్లించాలని సూచించారు.

సీఎం సహకారంతో అభివృద్ధి చేస్తా

మెదక్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం మంజూరు చేయాలి

మెదక్‌కు ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రం మంజూరు చేయాలని మెదక్ ఇంటర్మీడియట్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే రోహిత్‌ను కలిసి విన్నవించారు. ఈ ఏడాది మెదక్‌లో మూల్యాంకన కేంద్రం మంజూరుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇంటర్ జేఏసీ నాయకులు శశిధర్, అవినాశ్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట, జనవరి 30 : మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిలను విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్‌లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌ను హెచ్చరించారు. మంగళవారం చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే నెంబర్‌వన్ మంత్రిగా పేరు తెచ్చుకున్న హరీశ్‌రావును విమర్శించే స్థాయి మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌కు లేదన్నారు. హరీశ్‌రావు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. చేతనైతే అభివృద్ధిలో పోటీపడి చూపించాలని హితవు పలికారు. మెదక్ నియోజకవర్గ ప్రజలందరికీ కాకుండా కొందరికి మాత్రమే ఆయన ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు రమ్మని సర్పంచ్‌లు ఆహ్వానిస్తే హాజరుకాకపోవడం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మెదక్‌కు మంజూరైన మెడికల్ కాలేజీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ లు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, మాజీ సర్పం చ్ లక్ష్మణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు హేమచంద్రం, నాయకుడు దుర్గపతి తదితరులున్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు

వికటించిన అల్పాహారం

రామాయంపేట, జనవరి 30 : అల్పాహారం వికటించి ఐదుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన రామాయంపేట మండలం డి.ధర్మారంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలోని బాలుర వసతి గృహంలో ఉంటున్న 50 మంది విద్యార్థులకు ఉదయం పూట హాస్టల్ సిబ్బంది అల్పాహారం అందించారు. అల్పాహారం తీసుకున్న వెంటనే ఐదుగురు విద్యార్థులకు తీవ్రంగా వాంతులు కావడంతో హాస్టల్ సిబ్బంది వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. వైద్యురాలు డాక్టర్ హరిప్రియ నేతృత్వంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న బీసీ వెల్ఫేర్ అధికారి శంకర్‌నాయక్, రామాయంపేట తహసీల్దార్ రజనీ కుమారి ధర్మారం దవాఖానకు చేరుకుని విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం విద్యార్థులను వసతి గృహానికి తరలించారు. కొన్ని రోజులుగా పురుగుల అన్నం పెట్టడంతోనే విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శంకర్‌నాయక్ విలేకరులకు తెలిపారు.

ఐదుగురు విద్యార్థులకు అస్వస్థత

వివరాలు తెలుసుకుంటున్న బీసీ వెల్ఫేర్ అధికారి

సర్పంచ్‌ల సేవలు భేష్

చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్

చేగుంటలో సర్పంచ్‌లను సన్మానించిన ఎంపీపీ మాసుల శ్రీనివాస్

చేగుంట, జనవరి 30 : ఐదు సంవత్సరాలుగా ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు అహర్నిశలు బాధ్యతాయుతంగా పనిచేశారని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పదవీ కాలం పూర్తైన సర్పంచ్‌లు ఎంతో అదృష్టవంతులని, వారి హయాంలోనే గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారమైందని, కొత్తగా గ్రామ పంచాయతీల నిర్మాణం, కిచెన్‌షెడ్‌లు, ప్రకృతి వనాలు, శ్మశానవాటికలు, హరితహారం, సీసీ రోడ్లు, మురికి కాల్వలు వంటి అనేక పనులు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీడీవో ఆనంద్‌మేరీ, ఉప తహసీల్దార్ స్వప్న, సర్పంచ్‌లు అశోక్, బాల్‌నర్సు, కాశగోని లక్ష్మీ, గీతా, బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కాశబోయిన భాస్కర్, హాలవత్ స్వాతి, ఎల్లారెడ్డి, దొరగొల్ల రాములు, బాలమల్లయ్య, రేణుక, నాగమణి, సంతోష సిద్దిరెడ్డి, మోహన్, నెల్లూర్, కుమ్మరి శ్రీనివాస్, నిర్మలసత్యం, గీత, మహిపాల్, ఎంపీటీసీలు అయిత వెంకటలక్ష్మీరఘురాములు, బక్కిలక్ష్మీరమేశ్, బండికవిత విశ్వేశ్వర్, మెతకు శ్రీనివాస్, హోళియానాయక్, నవీన్, కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆలీతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలిగించాలి

భూముల రికార్డును పరిశీలిస్తున్న ఆర్డీవో

పెద్దశంకరంపేట, జనవరి 30 : పట్టణ శివారులోని సర్వేనంబర్ 1,258,238లో ఉన్న ప్రభుత్వ స్థలాలను మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, డీపీవో సాయిబాబాలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో సర్వేనంబర్ 1లో సర్వే చేసిన మ్యాప్ ప్రకారం అక్కడ మోడల్ స్కూల్ వద్ద ఆక్రమణ జరిగితే వెంటనే తొలిగించాలని అధికారులకు ఆదేశించారు. జీవో నంబర్ 58, 59లో నకిలీ సర్టిఫికెట్లు పెట్టిన వారిని వెరిఫికేషన్ చేయాలని అధికారులకు సూచించారు. ఆక్రమించిన ప్రభుత్వ భూములను వెంటనే రికవరీ చేయాలని ప్రజలు అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫీకున్నీసా, సర్పంచ్ అలుగుల సత్య నారాయణ ఉన్నారు.

రామాయంపేట సీఐగా వెంకటేశ్

సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్

రామాయంపేట, జనవరి 30 : రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శాంతి,భద్రతలు కాపాడటమే తన లక్ష్యమని, రామాయంపేట సర్కిల్ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. మహిళలు ఏ సమస్య వచ్చినా భయపడకుండా స్థానిక పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి తమ సమస్యలను చెప్పాలన్నారు. అనంతరం పాత సీఐ లక్ష్మీబాబుకు ఘనంగా వీడ్కోలు పలికారు.

త్వరలో గొర్రెలకు టీకాలు

నర్సాపూర్, జనవరి 30 :త్వరలో గొర్రెల పెంపకదారులకు నీలినాలుక వ్యాధి టీకాలు(బ్లూటింగ్) పంపిణీ చేయనున్నట్లు ఏడీ వెంకటయ్య తెలిపారు. మంగళవారం నర్సాపూర్‌లోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మూడులక్షల 39 వేల తొమ్మిది వందల మూడు నీలినాలుక వ్యాధి డోసులు వచ్చాయని తెలిపారు. ఈ టీకాలను త్వరలో గొర్రెలకు వేయిస్తామన్నారు. పెం పకందారులు వ్యాధి లక్షణాలు గమనించి వెంటనే పశువైద్యున్ని సంప్రదించి చికిత్స చేయిస్తే గొర్రెలు చనిపోకుండా కా పాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీ జనార్దన్‌రావు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు కిందపడి

చిన్నారి మృతి

మృతి చెందిన అనుశ్రీ (ఫైల్)

మెదక్‌రూరల్, జనవరి 30 : ప్రైవేట్ స్కూల్ బస్సు కింద పడి ఆరేండ్ల చిన్నారి మృతిచెందిన సంఘటన మెదక్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తారకరామనగర్‌కు చెందిన భిక్షపతి, నవీనాల కుమారై అనుశ్రీ (6) మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్నది. మంగళవారం ఉదయం స్కూల్‌కు వెళ్లి సాయంత్రం బస్సులోనే వచ్చి కిందికి దిగి ఇంటికి వెళ్లే క్రమంలో చిన్నారి బస్సు కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. బస్సులో వచ్చిన కుమారై ఎంతకీ ఇంటికి రాకపోవడంతో తల్లి నవీనా వచ్చి చూసే సరికి అనుశ్రీ టైర్‌కింద పడి మృతిచెంది కనిపించింది. దీంతో కుటుంబీకులు బోరున విలపించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే అనుశ్రీ మృతి చెందిందని తల్లిదండ్రులు, కాలనీ వాసులు ఆరోపించారు.

విజిలెన్స్ దాడులతో ఇబ్బందులు

వెల్దుర్తి, జ